ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 01 ఆగస్టు, 2025 | పేజీలు :08

## భూ భారతి దరఖాస్తులను 14లోగా పరిశీలన చేయాలి



2 లో

# విసి విజన్.. సర్కార్ సహకారం..




- శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ మార్క్ అభివృద్ధి
- ఈ యేడాది ఇంజనీరింగ్, లా కాలేజీలు, ఎం ఫార్మసీ, ఎంసిఎ కోర్సులు ప్రారంభం
- ఎల్ ఎండి ఫార్మసీ కాలేజీల్లో, గోదావరిఖని పీజీ కాలేజీల్లో, అకడిమిక్ బ్లాక్‌లు, ప్రహరి నిర్మాణం
- క్యాంపస్‌లో అందుబాటులోకి ఆధునిక ఆడిటోరియం

2 లో



## అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు అమృత్ 2.0 పథకం కింద ఖానాపూర్, కాలూర్‌లలో నిర్మిస్తున్న ఈఎల్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. మైల్ స్టోన్ ప్రకారం నిర్ణీత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనుల ప్రగతిపై అధికారులను, కాంట్రాక్ట్ సంస్థ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాప్యానికి తావు లేకుండా ఆయా విభాగాల వారిగా పనులను విభజించుకుని ఏకకాలంలో జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కాలూర్‌లో ట్యాంకు నిర్మిస్తున్న ప్రాంతానికి ఆనుకుని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అవసరమైన సామాగ్రిని సరిపడా సంఖ్యలో కూలీలను వినియోగిస్తూ నిర్విరామంగా పనులు జరిపించాలని నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. దుబ్బలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ విస్తరణ పనులను పరిశీలించారు. పనులు మందకొడిగా సాగడం పట్ల కలెక్టర్ గుత్తేదారులను నిలదీశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని తద్వారా బయో మైనింగ్ సులభమవుతుందన్నారు. మరింత పెద్ద మొత్తంలో కంపోస్ట్ తయారీ కోసం అవసరమైన ప్రతిపాదనలు

తరువాయి 2లో

కలెక్టర్ కుమార్ దీపక్

## వన మహోత్సవం లక్ష్యాలను విజయవంతంగా సాధించాలి



**ప్రజాపక్షం/ నస్పూర్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం కెపిడి మూడ్ సమీపంలోని కిషన్ రావ్ పల్లి గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, మొక్కలు నాటి భూమిని రక్షించాలని పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో వన మహోత్సవం పనులను సమర్థవంతంగా అమలు చేయడానికి 6గ్రీన్ టీంలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 400 మొక్కలు నాటిన తొమ్మిది గ్రీన్ టీంలకు బహుమతులు అందజేశామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో మొక్కల నాటకానికి ముందుగా మంచిర్యాల జిల్లా నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని, మొక్కల నాటే విషయంలో జిల్లా ర్యాంకింగ్స్‌లో మంచిర్యాల మొదటి స్థానంలో ఉండడం గర్వకారణమని చెప్పారు. మండలాల వారీగా వనాల విస్తరణకు 200 మొక్కల గణాంకంతో పాఠశాలలు, కళాశాలల వి ద్యార్థులు చురుకుగా పాల్గొంటున్నారని వివరించారు. విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన పెంచేందుకు పాఠశాలల స్థాయిలో స్పెష ల్ లెక్చర్లు, పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తున్నామని అన్నారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోని ఆరోగ్య కేంద్రాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మొదలుపెట్టినట్లు వివరించారు. హోమియో, ఆయుష్ కేంద్రాల్లోనూ మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, సబ్సెంటర్లు, ఉపకేంద్రాల్లోనూ మొక్కల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో గ్రామ స్థాయిలో మొక్కల సంరక్షణకు గ్రామవాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ ఉద్యోగులు జట్టు స్థాయిలో కృషి చేయడం పట్ల ప్రశంసించారు. మొక్కల పెంపకాన్ని 2.0 డిజిటల్ యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్, రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విసి విజన్.. సర్కార్ సహకారం..

ప్రజాపక్షం/కరీంనగర్

బిఆర్ఎస్ పాలనలో పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని శాతవాహన యూనివర్సిటీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. కొత్త కాలేజీలు, కొత్త కోర్సులు, మంజూరు చేయడంతో పాటు అందుకు అనుగుణంగా కొత్త బిల్డింగ్స్ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తోంది. గతంలో ఇదే యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా పని చేసిన ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ వైస్ చాన్సలర్ గా రావడం కలిసొచ్చింది. ఆయన బాధ్యతలు స్వీకరించిన తొమ్మిది నెలల కాలంలో జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీదర్ బాబు హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజీ, యూనివర్సిటీ క్యాంపస్ లో లా కాలేజీతో పాటు ఫార్మసీ కాలేజీలో ఎంఫార్మసీ, క్యాంపస్‌లో ఎంసీఏ కోర్సు మంజూరు కావడం విశేషం. అంతేగాక క్లాసుల నిర్వహణ కోసం ఎంఫార్మసీ, గోదావరిఖని పీజీ కాలేజీలకు అకాడమిక్ బ్లాక్‌లు మంజూరయ్యాయి. అర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కాలేజీలో గతంలో ఉన్న పాత సెమినార్ హాల్ ను సరికొత్త సీటింగ్, సౌండ్ సిస్టంతో ఆధునికరించి ఇటీవల మంత్రి పొన్నం చేతుల మీదుగా ప్రారంబించారు. మరో రెండు సెమినార్‌హాళ్లఆధునీకరణ పనులు చేపట్టబోతున్నారు.

**యూనివర్సిటీలో లా కాలేజీ...**

యూనివర్సిటీ పరిధిలో రెండు ప్రైవేట్ లా కాలేజీలు ఉన్నప్పటికీ యూనివర్సిటీలో ప్రభుత్వ న్యాయ కళాశాల లేదు. ఈ క్రమంలోనే మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీదర్ బాబు సహకారం తో రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీకీ లా కాలేజీ మంజూరు చేసింది. దీంతో త్వరలో నిర్వహించేబోయే లాసెట్ కౌన్సిలింగ్ దారా క్యాంపస్ లా కాలేజీలో మూడేళ్ల ఎల్ ఎల్‌బిలో అడ్మిషన్లు కల్పించబోతున్నారు.అలాగే రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సు కూడా ప్రారంభం కాబోతుంది. మూడేళ్ల ఎల్ ఎల్ బి ఒక్కో సెక్షన్ లో 60 అడ్మిషన్ల చొప్పున రెండు సెక్షన్లలో కలిపి 120 సీట్లు,రెండేళ్ల ఎల్ఎల్ఎం( ఇంట లెక్చువల్ ప్రాపర్టీ లా) కోర్సులో 20 సీట్లలో ప్రవేశాలు కల్పించబోతున్నారు. ఇప్పటికే లా కాలేజీకి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా( బిసిఐ) గుర్తింపునిచ్చింది.

**కొత్త కాలేజీలకు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మంజూరు**

లా కాలేజీలో తరగతులు బోధించేందుకు 14 టీచంగ్, ఇతర అవసరాల కోసం 19 నాన్ టీచింగ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే ఇంజనీరింగ్‌లో నాలుగు బ్రాంచ్‌ల్లో క్లాస్‌లు చెప్పేందుకు 54 టీచింగ్ పోస్టులు, ఇతర అవసరాలకు 33 నాన్ టీచింగ్ పోస్టులను మంజూరు చేసింది. ఈనెలలో క్లాస్‌లు ప్రారంబించాల్సి ఉండటంతో ప్రస్తుతానికి గెస్ట్ ప్యాకల్టి నియమకానికి నోటిఫికేషన్ ఇచ్చారు. ఏడాదిలోగా పర్మనెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే యూనివర్సిటీలోని ఎంబిఏ, ఎంకాం, ఎకానమిక్స్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫిజికల్ కెమిస్ట్రీ, తెలుగు,ఇంగ్లీష్, పుడ్ సైన్స్ టెక్నాలజీ, బాటనీ, కంప్యూటర్ సైన్స్, మ్యాథ్స్ కోర్సుల్లో క్లాస్ లు చెప్పేందుకు 35 మంది పార్ట్ టైం లెక్చరర్ల నియమకానికి నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తులు స్వీకరించారు.

**హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజీ..**

శాతవాహన యూనివర్సిటీ పరిధిలో క్యాంపస్‌తో పాటు ఎల్ ఎండి వద్ద ఫార్మసీ కాలేజీ, గోదావరిఖని సీజీ కాలేజీ ఉన్నాయి. వీటితో పాటు ఈ విద్యా సంవత్సరం కొత్తగా హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజీ ప్రారంభం కాబోతుంది. ఈ కాలేజీలో సీఎస్ఈ,ఈసీఈ,ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కోర్సులు మంజూరు చేశారు. బీటెక్‌లో ఒక్కో బ్రాంచ్ లో 60 అడ్మిషన్ల చొప్పున 240 సీట్లకు ప్రవేశాలు కల్పించనున్నారు. ఆప్‌సెట్ కౌన్సిలంగ్ లో ఈనెల చివరి వరకు 120 మంది విద్యార్థులు రిపోర్టు చేసినట్లు తెలిసింది.

**యూనివర్సటీకాలేజీభూముల పరిరక్షణకు చర్యలు..**

గతంలో ఎల్ఎండి సమీపంలోని ఫార్మసీ కాలేజీ భూముల ఆక్రమణ యత్నాలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే ఫార్మసీ కాలేజీ రూ.2.85 కోట్ల వర్సిటీ నిధులతో ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించారు. అలాగే గోదావరిఖని పీజీకాలేజీలో భూముల పరిరక్షణకు ప్రహరీ నిర్మాణం చేపట్టారు. ఈ రెండు కాలేజీల్లో అదనపు తరగతి గదుల కోసం అకాడమిక్ బ్లాక్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. యూనివర్సిటీ ఫార్మసీ కాలేజిలో బిఫార్మసీ మాత్రమే ఉండగా తాజాగా ఎంఫార్మసీ కోర్సుకుఫార్మసీకౌన్సిల్‌ఆఫ్ ఇండియా పర్మిషన్ ఇచ్చింది.

## ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించి పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ హెడ్ బాయ్,హెడ్ గర్ల్ స్పోర్ట్ సెక్రటరీ లకు ఎన్నికలు నిర్వచించి ఎన్నుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ఎలా జరుగుతాయి, ఏ విధంగా ఓటరు కు వారి ఓటును హక్కును వినియోగించుకుటున్నారని విద్యార్థులకు తెలిసేవిధంగా ఎన్నికలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రఘుతమ్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రజాస్వామ్యం స్ఫూర్తి భావితరాలకు అందించడం ఎంతో అవసరం తరతరాల బానిసత్వం తరువాత స్వతంత్రం పొందిన దేశం ప్రజా పాలన పద్ధతిని ఎన్నిక చేసుకొని పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా ఎన్నికలు నిర్వహించి ప్రభుతాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది.ఎన్నికలలో వయోజనలు అయినా అందరూ పాల్గొని తమ ప్రజాప్రతినిధులను చట్ట సభలకు ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.అలాగే మన కాకతీయ హై స్కూల్ విద్యార్థులకు చిన్న వయసులో ఓటు ఎలా వేయాలి ఓటు ప్రాముఖ్యత ఏమిటి అని తెలపడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, స్రవంతి ,పావని, సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్‌పి గౌస్ బాబా పదవీ విరమణ

**ప్రజాపక్షం/జగిత్యాల:** ఇంటెలిజెన్స్ కరీంనగర్ రీజినల్ అధికారి అడిషనల్ ఎస్‌పి ఎండి గౌస్ బాబా పదవీ విరమణ చేయగా పదవీ విరమణ సందర్భంగా జరిగిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ఇంటెలిజెన్సీ విభాగం జగిత్యాల జోనల్ ఇన్స్‌పెక్టార్ బాణాల రాజేందర్, ఎస్ఐ వెంకటన్న, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి వావిలాల గంగాధర్, ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు, రియాజ్, ఫీల్డ్ అధికారులు రషీద్, రాము, శ్రీధర్‌రావు, కొమురయ్య, హోంగార్డులు , సంపత్, తిరుపతిలు పాల్గొని అడిషనల్ ఎస్‌పి గౌస్‌బాబాకు పుష్ప



గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిబ్బంది అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ , పెద్దపలి అధికారులు సిబ్బంది, మిత్రులు శ్రేయోభిలాషులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశం కోసం దరఖాస్తులు

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** 2025–26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతాపూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కోసం జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు ఆగస్టు 08 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలలోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటేస్టడ్ చేసిన ఆగస్టు



8 సా 5 గంటల లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఆగస్టు 10న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు ఉంటుందని, ఇతర వివరాలకు పెద్దపల్లి కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మంజునాథ దేవాలయం ధర్మస్థల నిందితులను ఉరితీయాలి

### ఎన్ఐఎఫ్ డబ్ల్యు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** భారత జాతీయ మహిళా సమైక్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు గోదావరిఖని ప్రాంతంలో నల్ల బ్యాడ్జీలతోని నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షురాలు మడికొండ ఓదమ్మ,జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, జిల్లా కార్యదర్శి ఆసాల రమ లు ముఖ్య అతిథిగా పాల్గొని నిరసన కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం లోనీ మంజునాథ దేవాలయం ధర్మస్థలంలో వందలాది మంది యువతులు, మహిళలపై దారుణమైన అత్యాచారం హత్యోదంతంకు సంబంధించిన నిందితులను వెంటనే ఉరి తీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంజునాథ దేవాలయం ధర్మస్థలంలో జరిగిన హత్యోదంత ఘటనలపై వేగవంతంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ,దేవాలయం ధర్మస్థలంలో గత వారం రోజులుగా వెలుగు లోకి వస్తున్న ఘటనలు భయానకం తో పాటు తీవ్రమైన ఆవేదనను, ఆందోళనను కల్గిస్తున్నాయి అన్నారు. ఈ హత్యోదంత పరంపర మనసును కలిచి వేస్తుందని, ఆశ్రమాల పేరుతో, ఆలయాల పేరుతో,ఆధ్యాత్మిక చింతన పేరుతో, భక్తి పేరుతో మహిళలను వంచిస్తూ,సమాజంలో పెద్ద మనుషులుగా మతగురువులుగా, చెలామణి అవుతూ మహిళల మాన ప్రాణాలను హరించివేస్తున్నారని, తమకున్న అధికార బలం అండబలం, డబ్బు పలుకుబడితో చేసిన నేరాలు బయట పడకుండా నిర్దోషులుగా చెలామణి అవుతున్నారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం ధర్మస్థల ఉదంతాలే అన్నారు. 1998 నుండి 2014 వరకు దాదాపు 500 పైగా అమ్మాయిలు శవాలు పూడ్చిపెట్టారంటే ఆరాష్ట్ర ప్రభుత్వం, పోలీసు అధికారులు చూపిన నిర్లక్ష్యం కనిపిస్తుందని,ధర్మస్థల యాజమాన్యం నేరాల సాక్ష్యాధారాలను కూడా లేకుండా చేశారని,ప్రభుత్వం ను కూడ తమ కనుసన్నలలో ఉండేలా చేసుకున్నారనే అభిప్రాయం కలుగుతోందన్నారు. మహిళా సమాఖ్య నాయకురాలు దుబాసి రేణుక, తాటి పెల్లి భాగ్య, చింతల సుజాత, గోషిక రాజేశ్వరి, అంజలి, మాటూరి నీలిమ, వనపాకల ఓదమ్మ, కటుకూరి భాగ్య, నస్రిన్, హసీనా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించాలని సూచించారు.

**బస్తీ దవాఖాన, పాఠశాల ఆకస్మిక తనిఖీ :** ఖానాపూర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న బస్తీ దవాఖానను కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి గురువారం తనిఖీ చేశారు. చికిత్సల కోసం వచ్చిన రోగులను పలుకరించి వారికి అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ఆస్పత్రులకు సంబంధించి వ్యర్థాలను రోజువారిగా సేకరిస్తూ నిర్దేశిత ప్రాంతంలో డిస్పోజ్ చేసేలా పర్యవేక్షణ జరుపాలని అధికారులను ఆదేశించారు. ఇన్సినరేటర్ జిల్లాలో అందుబాటులో ఉన్నందున బయో వెస్టేజ్ ప్రక్రియ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. కలెక్టర్ కాలూర్‌లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. మెనూలో పొందుపర్చిన విధంగా పిల్లలకు పౌష్టికాహారం అందించాలని హెచ్‌ఎంకు సూచించారు. కలెక్టర్ వెంట డీయంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ కమిషనర్ రవిబాబు,ఈఈమురళి,మోహన్‌రెడ్డి ఉన్నారు.

## భూ భారతి దరఖాస్తులను 14లోగా పరిశీలన చేయాలి

### జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణ ప్రభుత్వం,గత నెల కిందట నూతనంగా పెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతులు భూ సమస్యలపై చేసుకున్న ప్రతి దరఖాస్తులను పరిశీలించి ఆగస్టు 14లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక రూపొందించాలని ,అలాగే మీసేవ కేంద్రాల సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు .వారి వెంట మండల తహసీల్దార్ వరంధన్ ,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవన్‌ను సందర్శించిన గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు గురువారం రోజున హైదరాబాద్‌లోని చారిత్రాత్మకమైన రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతి భవన్ చరిత్ర, నిర్మాణ శైలి, ఇందులో ఉన్న ముఖ్యమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. అక్కడి గైడ్‌ల సహాయంతో వారికి ప్రాంగణంలోని ప్రధాన హాల్స్, సమావేశ మందిరాలు మరియు రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలపై పూర్తి అవగాహన కలుగజేయబడింది. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి అధికారిక నివాసాల్లో ఒకటైన ఈ భవన సముదాయం విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని, ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు. ఈ సందర్శన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన అధికారులకు, రాష్ట్రపతి భవన్ సిబ్బందికి గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్శనలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, దీపిక, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘన సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని మండల నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కుడుదుల వెంకన్న, అలాగే వైస్ చైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డి పాలకవర్గ సభ్యులను గురువారం శాలువాతో ఘనంగా సన్మానం చేసిన మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, మంథని మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్,పిఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ దాడి క్రాంతికుమార్, రాపెల్లి సమ్మయ్య, అట్టెం వినయ్, దొరగొల్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్,పోగుల సాగర్ ఉన్నారు.

# శంకరయ్య కృషితోనే అభివృద్ధి చెందిన సహకార సంఘం

### కార్యదర్శుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రూప్ సింగ్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** అనుభవం అంకితభావంతో పని చేసిన బొంగోని శంకరయ్య గౌడ్ నిరంతరం కృషివందని కనుకుల సహకార సంఘం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని పి ఎ సి ఎస్ కార్యదర్శుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్, సింగిల్ విండో ఛైర్మన్ కోట వీణ రాజమల్లారెడ్డి లు అన్నారు. గురువారం మండలంలోని కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 31 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న బొంగోని శంకరయ్య గౌడ్ ఆత్మీయ సన్మాన సభ కనుకుల లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే సమాజంలోని రైతుల శ్రేయస్సు కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి శంకరయ్య అని 31 సంవత్సరాలుగా ఈ ప్రాంత రైతాంగానికి ఎన లేని కృషి చేశారని తమ ప్రాంతం బాగుంటే రైతులు బాగుంటారని సంకల్పంతో వారి పదవీకాలంలో ఉన్న ఛైర్మన్ పాలకవర్గ సభ్యులతో కలిసి పని చేశారని రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు ముందుండే వ్యక్తిగా మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పిఎసిఎస్ సంఘాల ఛైర్మన్ లు, కార్యదర్శులు, బ్యాంకు సిబ్బంది కుటుంబ సభ్యులు బంధుమిత్రులు రైతులు శంకరయ్య ను శాలువాలు గజ మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, ఆళ్ల సుమన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మేనేజర్ శశిధర్ రావు, సేల్స్ ఆఫీసర్ వంశీకృష్ణ, ఫ్యాక్స్ యూనియన్ అధ్యక్షులు కే శెట్టి విక్రమ్, సొసైటీ కార్యదర్శులు బూరుగు సంతోష్ కుమార్, వి రమేష్,సతీష్, నబియుద్దీన్, మదన్ మోహన్, ప్రసాద్, రవీందర్ రెడ్డి, సహకార అధికారులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పాదయాత్రను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు వివరించడానికి కాంగ్రెస్ పార్టీ ఈనెల 2,3 తేదీల్లో ఆలూరు నుంచి ఆర్మూర్ పట్టణం వరకు చేపట్టిన పాదయాత్రలో ఏఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొంటున్నందున కాంగ్రెస్ శ్రేణులపెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సహకార సంఘాల రాష్ట్ర ఛైర్మన్, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఈనెల 2న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆలూరు నుంచి గగ్గుపల్లి, ఇస్సాపల్లి మీదుగా ఆర్మూర్ పట్టణం వరకు పాదయాత్ర చేస్తారన్నారు. 3న ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు ఆర్మూర్‌లోని గోల్ బంగ్లా నుంచి శ్రమదానం చేస్తారని వివరించారు. ఈ పాదయాత్రలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, బాల్కొండనియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొంటారన్నారు. జైబాపు, జైభీమ్, జై సంవిధాన్‌కు కొనసాగింపుగా పాదయాత్ర సాగుతుందన్నారు. ప్రధానమంత్రి మోదీ రాజ్యాంగాన్ని విధ్వంసం చేయడానికి నిరసిస్తూ యాత్ర సాగుతుందని చెప్పారు. 2న రాత్రి పట్టణంలోని సి కన్వెన్షన్ హాల్‌లో ప్రజాప్రతినిధులు బస చేస్తారన్నారు. మూడో తేదీన అర్గుల్ లోని పివిఆర్ యమునా గార్డెన్‌లో ఉమ్మడి నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం ఉంటుందన్నారు. సమావేశంలో ఆయా మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, చౌకధరల దుకాణం నుంచి సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పేదలకు ఇచ్చి ఆదుకుంటున్న విషయాలను వివరిస్తారన్నారు. కేంద్రంలో 11 ఏళ్లలో ప్రధాని మోదీ చేస్తున్న విధ్వంసాన్ని నాయకులు పాదయాత్రలో వివరిస్తారని, అన్ని వర్గాలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించి సంక్షేమ పథకాల వైపు కొనసాగిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌కు చెందిన కెటిఆర్, హరీష్‌రావు, బిజెపికి చెందిన కిషన్ రెడ్డి, బండి సంజయ్, స్థానిక ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి భయపడి విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తే బిజెపి నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని కె.ఏ. పాల్‌గా అభివర్ణించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మార చంద్రమోహన్, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, మునిసిపల్ మాజీ ఛైర్మన్లు అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, మాజీ వైస్ ఛైర్మన్ మున్నా భాయ్, మండల అధ్యక్షులు రవి, భూమేష్, చిన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్, మాజీ కౌన్సిలర్లు ఇంతియాజ్, ఫయాజ్, హనుమాండ్లు, కాంగ్రెస్ నాయకులు గిరి, చిట్టిరెడ్డి, భూపేందర్, రవికాంత్ రెడ్డి, జిమ్మి రవి, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద కాల్వ సమస్య పరిష్కరించాలని అమరణ నిరాహార దీక్ష



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వరద ముంపు గురికాకుండా నిర్మాణ పనులు చేపట్టాలని మాజీ వార్డు కౌన్సిలర్ తుడి రవీందర్ రెడ్డి గురువారం సాయిబాబా ఆలయం ఎదురుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మద్దతు పలికారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులు వరద కాలువను అనేక వంకలు తిప్పుతూ ఇష్టారీతిన నిర్మించారని పేర్కొన్నారు. ఎలాంటి ప్లానింగ్ లేకుండా హౌసింగ్ బోర్డ్ కాలనీలో వరద ముంపుకు గురై ఆస్తి నష్టంతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.దీక్షకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్‌లు మద్దతు పలికారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ దీక్షను విరమింప చేశారు. కలెక్టర్‌కు నివేదించి సమస్యను

## వినికిడి పరికరాలను అందించిన జిల్లా వైద్యాధికారి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గురువారం రోజున ప్రాథమిక విద్యను అభ్యసించుచున్న 10 మంది వినికిడి లోపం గల విద్యార్థులకు వినికిడి పరికరాలను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి అందచేశారు. జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము లో ఆరోగ్య శాఖ గుర్తించిన వినికిడి లోపం గల విద్యార్థులను జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అలీమ్ కో ట్రస్ట్ నందు వినికిడి పరీక్షలు నిర్వహించి , వినికిడి పరికరాలను అలీమ్ కో ట్రస్ట్ వారు అందించారు. అనంతరం ఆర్.బి.ఎస్.కె. వైద్యాధికారులకు , సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. అన్నా ప్రసన్న కుమారి మాట్లాడుతూ సమయపాలన పాటించాలని, మీ టూర్ షెడ్యూల్ ప్రకారంగా అంగన్ వాడి మరియు పాఠశాలలకు వచ్చే తేదిలను నెల రోజుల ముందు వారికి తెలియచేయాలని, ఉదయం పాఠశాలలో విద్యార్థులతో సీజనల్ లో వచ్చే వ్యాధుల గురించి వాటి జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని, సాయంత్రం వరకు ఉండి హాజరును నమోదు చేయాలని అన్నారు. పాఠశాలల్లో వంటగదిని పరిశీలించి, పరిశుభ్రత పాటించాలని, వంటగది లో పనిచేసే సిబ్బందికి పరిశుభ్రత పాటించే విధంగా తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రామ్ అధికారి డా. బి. కిరణ్ కుమార్, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు, సిబ్బంది మరియు శ్రీమతి స్వర్ణలత, ఫీల్డ్ రిలేషన్ ఆఫీసర్, జిల్లా సంక్షేమశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కరపత్రాలు విష్కరణ

**ప్రజాపక్షం/ముత్తారం/ మంథని :** మంథని మున్సిపాలిటీ ఆవరణంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభల కరపత్రాలను గురువారం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ఆధ్వర్యంలోఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన మంథని పట్టణంలో ఆగస్టు 17న తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా మహాసభలను నిర్వహించబోతున్నామని అన్నారు. గత 30 సంవత్సరాలుగా మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి విజయాలను సాధించామని అన్నారు. గత కార్యక్రమాలను సమీక్షించుకొని రాబోయే మూడు సంవత్సరాలకు భవిష్యత్ కార్యాచరణ ఈ మా సభలో రూపొందిస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గడిపల్లి మల్లేష్,చిప్పకుర్తి సంధి,కోశాధికారి సింగారం గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్‌టిసి బస్సులు ప్రారంభించిన మంత్రి అడ్లూరి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని ,మల్లన్న పేట గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అనంతరం స్వామివారి ఆలయ ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు .తదుపరి మల్లన్న పేట ,శంకర్రావు పేట ,వెంగలాపూర్ ,నంది పల్లె మీదుగా జగిత్యాల వరకు నూతన ఆర్టీసీ బస్సును రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి ల్ కుమార్ నాయకులు అధికారులతో కలిసి ,జెండా ఊపి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్ ,డిపో మేనేజర్ ,ఏఎంసీ ఛైర్మన్ భీమ సంతోష్ ,వైస్ ఛైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలానికి వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు మంజూరు చేయడం జరిగిందని మండలం వ్యవసాయ అధికారిని బొట్ల కరుణ ఒక ప్రకటనలో తెలిపారు .వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు మంజూరు అయినవి .ఈ యంత్రాలు సన్న ,చిన్న కారు ,ఎస్సీ ,ఎస్టి మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ ,మిగతా రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుందని , మండలానికి మంజూరు చేయబడిన యంత్రాలు సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 3,బన్ ఫార్మర్ 1,బ్రష్ కట్టర్ 3,పవర్ టిల్లర్ 1,రోటవేటర్ 14,స్ట్రా బేలర్ 3,బ్యాటరీ ఆపరేటెడ్ స్ప్రేయర్ 215,పవర్ స్ప్రేయర్ 4,పవర్ విడర్1,డిస్క్ హ్యా రో 18 , పరికరాలు అందుబాటులో ఉన్నాయని ,ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనే అర్హులైన రైతులు తమ పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ ,ఆధార్ కార్డు జిరాక్స్ ,రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ,ట్రాక్టర్లు జోడించే వ్యవసాయ ఉపకరణాలకి ట్రాక్టర్ ఆర్ సి రాతపూర్వ దరఖాస్తు పత్రాన్ని సంబంధిత వ్యవసాయ అధికారి లేదా వసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని తెలిపారు.

## బాధితకుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం / ధర్మపురి :** రోడ్డు ప్రమాదానికి గురై బ్రెయిన్ సర్జరీ కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఓ నిరుపేద యువకుడికి ఫేస్ బుక్ మిత్రులు రూ.లు 1.52 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురికి చెందిన అక్కనపల్లి రాజు అనే యువకుడు 5ఏళ్ల క్రితం రోడ్డు ప్రమాదానికి గురవడంతో బ్రెయిన్ సర్జరీ చేయించారు. ప్రస్తుతం మరోసారి బ్రెయిన్ సర్జరీ చేయించాల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. రాజు తండ్రి 5ఏళ్ల క్రితం మరణించగా తల్లితో కలిసి అదే ఇంట్లో ఉంటున్నాడు. వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా, వీరి దీన స్థితిని గమనించిన ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేశికుంట రమేష్ స్పందించి జూలై 4న ఫేస్ బుక్‌లో పోస్టు చేసి సాయం అందించాలని కోరాడు. ఎన్నారైలు, ఇతర దాతలు రూ.లు 1.52 లక్షలు విరాళాలు రాజు తల్లి అంజలి బ్యాంక్ ఖాతాకు పంపించారు. వాటిని స్థానిక సిఐ రాం నర్సింహా రెడ్డి బాధిత కుటుంబానికి ఎస్సై ఉదయ్ కుమార్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాధవ రావుతో కలిసి పంపిణీ చేశారు. దాతల సాయంతో వైద్యం చేయిస్తారని రమేష్ తెలిపాడు.

## కోర్టు భవనానికి భూమి కేటాయింపు..

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :జిల్లా కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అధికారులు కేటాయించారు.సారంగాపూర్ మండలంలోని చించోలి.బి గ్రామ శివారులో 6.32 ఎకరాల భూమిని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించారు.గురువారం ఈ స్థలాన్ని రెవెన్యూ,న్యాయ శాఖాధికారులు కలిసి పరిశీలించారు.ఈ పరిశీలనలో డిఎల్ఎస్ఎకార్యదర్శి రాధిక, ఆర్డిఒ రత్నకళ్యాణి,తహసిల్దార్ శ్రీదేవి,ఇతర న్యాయ రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

### కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా



ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి గ్రామ సమీపంలో గల పెద్దవాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సబ్‌కలెక్టర్ పట్టుకుని పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాత్రమే ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎడపల్లి అంగన్‌వాడీ పౌష్టికాహారం అక్రమ రవాణా

ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో గల అంగన్‌వాడీ కేంద్రం నుంచి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఉద్దేశించిన బియ్యం, పాలు, బాలామృతం వంటి పౌష్టికాహారాన్ని అక్రమంగా తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకున్నారు. గురువారం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంతకాలంగా అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్ స్థానంలో ఆమె కుటుంబీకురాలు వస్తున్న క్రమంలో అంగన్‌వాడీ వర్కర్ ప్రోత్సహంతో, మరో వ్యక్తి సైకిల్ పై పౌష్టికాహారాన్ని తరలించడానికి ప్రయత్నిస్తుండగా, గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న పౌష్టికాహార సరుకులను గుర్తించిన గ్రామస్తులు తక్షణమే వారిని నిలువరించి, విషయాన్ని మీడియాకు ఉన్నతాధికారులకు తెలియచేశారు. సమాచారం అందుకున్న వారు సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ రవాణాలో పట్టుబడి తరలిస్తున్న సరుకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు, పేదల పౌష్టికాహారాన్ని దొంగలించడం దారుణమని ఆవేధన వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి అక్రమ రవాణాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుంటే, కొందరు స్వార్థ పరులు వాటిని అక్రమంగా తరలించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా స్థాయి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు ఈ ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు గ్రామస్తులు ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పొలాల రహదారి బురదమయం.. రైతుల ఆందోళన



ప్రజాపక్షం/ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులోని పంట పొలాలకు వెళ్లే రహదారి మొరం లారీలు, ఇతర భారీ వాహనాల రాకపోకలతో పూర్తిగా బురదమయంగా మారిందని గ్రామస్తులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బురద కారణంగా పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పరిస్థితిలో మార్పు రావడం లేదని వారు వాపోతున్నారు. గ్రామస్తులు, రైతులు తెలిపిన వివరాల ప్రకారం గత కొంతకాలంగా ఈ రహదారి గుండా మొరం లారీలు నిరంతరం రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో రోడ్డు మొత్తం కంకర, మట్టి కలిసి బురదగా మారి, వాహనాలు వెళ్లడం అటుంచి, కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా పోయింది. వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా తయారవుతోందని, ఈ బురదలో వాహనాలు చిక్కుకోవడం,, పాదచారులు జారిపడటం వంటి సంఘటనలు నిత్యకృత్యమయ్యాయని రైతులు పేర్కొన్నారు. ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంటల పనులకు వెళ్లాలంటే గంటల తరబడి శ్రమించాల్సి వస్తుందని, పంట పొలాల్లో నుంచి అత్యవసర సమయాల్లో ఆస్పత్రులకు వెళ్లాలన్నా తీవ్ర భయాందోళన చెందుతున్నామని వారు తెలిపారు. ఈ సమస్యపై మండల రెవెన్యూ, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి, మొరం లారీల రాకపోకలను నియంత్రించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు.

## జాతీయ పక్షి నెమలిపై ఊరకుక్కల దాడి



ప్రజాపక్షం/నిజామాబాద్ :జాతీయపక్షి నెమలిపై ఊరకుక్కలు దాడి చేసి ప్రాణం తీసిన ఘటన కలకలం రేపింది. వివరాలిలా ఉన్నాయి. సిరికొండ మం డల కేంద్రంలో గురువారం సాయంత్రం విషాదకర ఘటన చోటు చేసుకుంది. గ్రామ పరిసరాల్లో స్వేచ్ఛగా విహరిస్తున్న జాతీయ పక్షి నెమలిపై ఊర కుక్కలు దాడి చేసి ప్రాణం తీసిన ఘటన స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. స్థానికుడు చెరుకుపల్లి శ్రీను తెలిపిన వివరాల ప్రకారం మేత కోసం ఓ ఇంటి దగ్గరకు చేరిన నెమలిని కొన్ని కుక్కలు వెంబడించి ఒక్కసారిగా దాడి చేశాయి. వాటి పంజాల్లో చిక్కిన నెమలి కొద్దిసేపు తలపడి ప్రతి ఘ టించిన చివరికి మృత్యువుకు లోనైంది. గాయాలు తీవ్ర మవ్వటంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. సమాచా రమందు కున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పక్షిన పరిశీలించారు. పూర్తి నివేదిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో భయానక వాతావరణం నెలకొల్పింది. ఇప్ప టికే ఊర కుక్కలు సంచారం పెరిగిపోయింది. పశుక్షాదులకు మాత్ర మే కాకుండా మానవులకు ప్రమాదమే చిన్నపిల్లలు ఇంటి బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారని పలువురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలని డిమా ండ్ చేశారు.

## పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేలా ప్రజలతో వ్యవహరించాలి

### జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే విధంగా ప్రజలతో పోలీసు లు వ్యవహరించాలని కుమ్రం భీం ఆసి ఫాబాద్ జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ అన్నారు. గురువా రం కాగ జ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్‌పి సందర్శించి పోలీస్‌స్టేష న్‌లోని పలు విభాగాలను సమీక్షించారు. స్టేషన్‌లోని పలు రికా ర్డులు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, జిడి చార్ద్ షీట్లు, కేస్ డైరీలు, తదితర అధి కార పత్రాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరి సరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించేలా పలు సూచనలు చేశా రు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎస్‌హెచ్‌ఓ ద్వారా వివ రాలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు. త నిఖీలో భాగంగా పోలీస్‌స్టేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ విధి నిర్వహణ, ప్రజలపై ప్రత్యేక దృష్టి, నైతిక బాధ్యతపై మార్గనిర్దేశనం చేశారు. శాం తిభద్రతల పరిరక్ష ణకు , నేరాల నియంత్రణకు కృషిచేయాలని, బ్లూ కోల్ట్ సిబ్బంది డ్యూటిలో ఉన్నప్పుడు డయల్ 100 కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటన స్థలానికి చేరుకునేలా చూడాలని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిష్టతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజం, కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి, కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి: ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ఖానాపూర్ :ఖానాపూర్ నియోజకవర్గంలో ఆగస్టు 3,4 తేదీన జరిగే జనహిత పాదయాత్రలో ఉమ్మడి అదిలాబాద్ పరిధిలో గల అన్ని నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శులు ఎంబడి రాజేశ్వర్,రాంభూపాల్ అన్నారు.వారు మాట్లాడుతూ ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,పాల్గొంటారు.ఈ పాదయాత్ర ఆగస్టు 3,4 తేదీన నియోజకవర్గ కేంద్రమైన ఖానాపూర్ మండలంలోని బాదన్ కుర్తి గ్రామం నుండి సాయంత్రము 5 గంటలకు మొదలవుతుందని అక్కడి నుండి మస్కాపూర్ గ్రామం మీదుగా ఖానాపూర్ పట్టణంలో తెలంగాణ చౌక్ వద్ద తెలంగాణ తల్లి పూలమాలవేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని రాత్రి పట్టణంలో గల ఏఎంకే ఫంక్షన్ హాల్ లో బస చేస్తారని,తర్వాత రోజు ఖానాపూర్ పట్టణంలో పాదయాత్ర ఉంటుందని,ఈ పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీ అంతర్గతంగా ప్రజలకు చేస్తున్న పథకాలు గురించి వివరిస్తూ,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఇంతవరకు పేద ప్రజలకు అందుతున్నాయో తెలుసుకుంటారని,అదేవిధంగా పట్టణంలో శ్రమదాన కార్యక్రమం ఉంటుందని,పాదయాత్రలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు చెందిన ఇన్చార్జి మంత్రులు కూడా రావడం జరుగుతుంది.ఈ యొక్క జనహిత పాదయాత్ర కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని,అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్,వైస్ చైర్మన్ మజీద్,ఆత్మ చైర్మన్ తోట సత్యం,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,మండల అధ్యక్షుడు దొనికిన దయానంద్,పార్టీనాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## మహిళా సంఘాల ద్వారా హస్తకళలకు ప్రోత్సాహం: కలెక్టర్

ప్రజాపక్షం/నిర్మల్:మహిళల ఆలోచనలు వెలుగులోకి తెచ్చేందుకు మహిళా సంఘాలు తోడ్పాటునిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.గురువారం సాయంత్రం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆకాంక్ష హాత్ కార్యక్రమాన్ని కలెక్టర్ ఖానాపూర్ శాసనసభ్యుడు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలను ఎమ్మెల్యేతో కలిసి వీక్షించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్‌త కార్యక్రమంలో పెంబి మండలంలో చేపట్టిన కార్యక్రమాలకు గాను దేశవ్యాప్తంగా 500 మండలాలకు గాను పెంబి మండలానికి 4వ ర్యాంకు వచ్చిందని అన్నారు.పెంబి మండలాన్ని ఉత్తమ మండలంగా తీర్చేలా కృషిచేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.త్వరలోనే పలువురు జిల్లా ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రస్థాయిలో జరగబోపు కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా కాంస్య పతకాన్ని అందుకోనున్నట్లు తెలిపారు.పెంబి మండలాన్ని ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ మండలంగా మార్చమని అన్నారు.మూడు నెలల పాటు జరిగిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం వల్ల సాధ్యమయింది అన్నారు.పెంబి మండలానికి విద్య,వైద్యం,వ్యవసాయం,పోషణ,సాంఘీక అభివృద్ధి అంశాల్లో మెరుగైన వృద్ధి సాధించామని తెలిపారు.గర్భిణీ స్త్రీల నమోదు,డయాబెటిస్ స్క్రీనింగ్,సప్లిమెంటరీ న్యూట్రీషియన్ లలో వంద శాతం,పరిపూర్ణత సాధించడంతో పాటుగా భూ హెల్త్ కార్డుల జారీలో 70 శాతం,మహిళా సంఘాల రుణాల విషయంలో 94 శాతం పరిపూర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.మహిళా సంఘాలు ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు.నీతి అయోగ్ ఆకాంక్ష హాత్ కార్యక్రమం నేటి నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు రోజులపాటు మహిళా సంఘాల హస్తకళలు ప్రదర్శనలతో పాటు,అమ్మకాలు ఉంటాయని చెప్పారు.ఆ తర్వాత ఖానాపూర్ శాసనసభ్యుడు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ,నీతి అయోగ్ పెంబి ఆస్పిరేషన్ బ్లాక్ నకు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకు రావడం సంతోషకరమైన విషయమని అన్నారు.పెంబి మండలం ఉత్తమ స్థానంలో నిలిచేందకు కృషిచేసిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,జిల్లా అధికారు,పెంబి మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అధికారులు అంకితభావంతో పనిచేయడంతోనే ఉత్తమ ర్యాంకు సాధ్యమైందని అన్నారు.మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలబడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,నాటికలను ప్రదర్శించారు.పెంబి మండల అధికారులు,అంగన్వాడీలు,ఏఎన్ఎం,ఆశాలు,ఇతర ఫ్రంట్ లైన్ ఉద్యోగులను కలెక్టర్ ఎమ్మెల్యేలు శాలువాతో సన్మానించి,ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు అంబేద్కర్ కలెక్టర్,అదనపు కలెక్టర్,ఎమ్మెల్యే తో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,జిల్లా అధికారులు,పెంబి మండల అధికారులు,ఇతర అధికారులు,సిబ్బంది,మహిళా స్వయం సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమావేశం నిర్వహణ..



**ప్రజాపక్షం/లక్ష్మ ణచందా:**మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ వడ్యాల్ నందు గురువారం లక్ష్మ ణచందా,మామడ,దిలావర్పూర్,నర్సాపూర్ జి మండలాలలకు చెందిన ఉన్నత పాఠశాల,ప్రాథమికోన్నత పాఠశాల,కస్తూరిబా పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయుల సమావేశం జరిగినట్టు మండల విద్యాధికారి ఆశోక్ వర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు అందరూ విద్యా వ్యవస్థలో నూతనంగా అమలు అవుతున్న అంశాలను గమనిస్తూ విద్యార్థులకు నూతన విషయాలను వారికి అర్థమయ్యే విధంగా వివరించాలని చెప్పారు. నిర్మల్ జిల్లాలో అమలవుతున్న బాలశక్తి కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో అమలు చేస్తూ,కార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశాన్ని ప్రతి విద్యార్థికి తెలిసేలా చూడాలని కోరారు.అంతేకాకుండా పోక్సో,డ్రగ్స్ మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను విద్యార్థులందరికీ తెలియజేస్తూ జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అశోక్ వర్మ,వివిధ మండలాల ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు గంగసురేష్,సుదర్శన్ సి. ఆర్పి సుధాకర్ లు పాల్గొన్నారు.

## గిరిజన ప్రవేశాలకు ప్రత్యేక కోటాకు దరఖాస్తు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**202526 విద్యా సంవత్సరానికి రామంతాపూర్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతి ప్రవేశాలకు గిరిజన కమిషనర్ నోటిఫికేషన్ విడుదల చేశారు.గిరిజన విద్యార్థుల కోసం మొత్తం ఆరు సీట్లు (బాలికలకు3,బాలురకు 3) కేటాయించారు.ఈ కోటాలో గోండు,నాయక పోడులకు రెండు సీట్లు,ఇతర గిరిజనులకు ఒకటి,లంబాడా,సుగాలీలకు మూడు సీట్లు రిజర్వ్ చేశారు.నిర్మల్ జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలి.జూలై 1 నుండి జూలై 8 వరకు దరఖాస్తులకు చివరి తేదీగా నిర్ణయించారు.

## ఫలించిన 30 ఏళ్ల నిరీక్షణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**జిల్లా ప్రాంతం విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాల కావలనే 30 ఏళ్ల జిల్లా విద్యార్థుల పోరాటం, నిరీక్షణకు తెర దించుతూ దశాబ్ధాల కలను సాకారం చేసి జిల్లాకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయించటానికి కృషి చేసిన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ టియు ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. దశాబ్ధాల కలను సాకారం చేస్తూ విద్యార్థుల సౌకర్యార్థం ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటుకు ప్రభుత్వం జిఒను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సలహాదారు షబ్బీర్‌అలీ, విసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. కార్యక్రమంలో రవి, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సలాం



**ప్రజాపక్షం/ముధోల్:**ఎండానక,వాననక వేకువజాము నుండి పనిచేస్తూ ఊరు మొత్తాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ అందరికీ స్వచ్ఛవతారణాన్ని కలిప్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి ఒక్కరు సలాం కొట్టాల్సిందే.సరైన వేత నం,ఉద్యోగ భద్రత లేకున్నా పొట్ట కూటికోసం పని చేస్తూ జీవనం గడుపుతున్నారు.వారు నిర్వహిస్తున్న విధులు విలువకట్టలేనివి.వారుంటేనే ఊరి పరిశుభ్రత, స్వచ్ఛ వాతావర ణం అందరికీ లాభం.వారు విధుల్లో పాల్గొనని యెడల ఊరంతా వెలవెలపోవుడే.ఎండాకాలంలో ఎండలో,వర్షాకాలంలో వర్షంలో ఊరి పరిశుభ్రత బాధ్యతను తమ కర్తవ్యం గా భావించి విధులు నిర్వహిస్తున్నారు.గ్రామంలో ఏ ఒక్క వీధిలో అపరిశుభ్రత లేదుమురికి కాలువలు పేరుకుపోయి నిండా నిండిలేవు.గత కొన్ని రోజులుగా వర్షం కురుస్తున్నా మురికి కాలువలను శుభ్రం చేయడం ,ఇంటింటా చెత్తను సేకరించడం,వర్షాకాలంలో గడ్డి,పొదలు అధికంగా పెరిగి విష జీవులు సంచరించే అవకాశం ఉన్నందున గ్రామంలోని ప్రతి ఒక్క వీధిలో అందరి ఇళ్ల ముందున్న పొద లు, గడ్డిని తీసేసి స్వచ్ఛంగా చేసున్నారు.ఊరి స్వచ్ఛతకు ఇంత గా కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రజలు,ప్రజాప్రనిధులు,ప్రభుత్వం ప్రతి ఒక్కరు ఆదరించాల్సిందే.అంతే కాకుండా ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తున్నపారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాన్ని అంది ంచి ,ఉద్యోగ భద్రతను కల్పించాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

## షరతులు లేకుండా బీడీ కార్మికులు అందరికీ జీవన భృతి అమలు

### ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజన్న

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్,టియుసిఐ ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో గల ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా ప్రదర్శన జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాజన్న మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ రోలర్స్ బీడీ ప్యాకర్స్,నెలసరి ఉద్యోగులకు,జీవన భృతి పొందుతున్నారని ఇంకా 40 వేల మందికి ఎలాంటి జీవనభృతి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై ఆంక్షలు విధిస్తూ బీడీ కట్టపై పుర్రె ఎముకల గుర్తు ముద్రించడంతో బీడీ పరిశ్రమపై 28 శాతం జిఎస్టి విధించడంతో బీడీ పరిశ్రమ రోజురోజుకు క్షీణించి నెలకు లో 8 రోజులు పని మాత్రమే దొరుకుతా ఉంది పని లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరిని ఆదుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం ద్వారా కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి కల్పించాలని కోరారు.రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల్లో హామీ ప్రకారం చేయూత పథకం ద్వారా 4000 జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చి 20 నెలల కాలం గడిచినప్పటికి అమలు చేయకపోవడం బాధాకరమని వెంటనే ఇవ్వాలని డిమాండ చేశారు.లేనియెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సర్కారుకు నిరాశ తప్పదని హెచ్చరించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని కనీస పెన్షన్ 9000 అమలు చేయాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ జారీ చేసిన జీవ 282ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడులను విరమించుకోవాలి రాష్ట్ర అసెంబ్లీ లేబర్ కోడుల ఆమాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని సామాజిక భద్రత కల్పించి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ జిల్లా అధ్యక్షుడు ఏం బక్కన్న జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మ ణ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి టి.యు.సి.ఐ జిల్లా నాయకులు సరస్వతి పుష్ప కవిత పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులతో ఇబ్బందులు

### గడ్కోల్ బ్రిడ్జి వద్ద ప్రయాణం నరకం



**ప్రజాపక్షం/నిజామాబాద్:**గడ్కోల్ మీదుగా సిరికొండ వెళ్లాలంటే అక్కడి ప్రజలు ఎన్నో అవస్థలు పడాల్సి వస్తుంది. గడ్కోల్ వద్ద బ్రిడ్జి పనులు పూర్తి కాకపోవటంతో వర్షాకాలం అటు నుండి వెళ్లాల్సిన వాహనాలకు తిప్పలు తప్పడం లేదు. ప్రయాణీకులు అవస్థలు గమనించి గ్రామస్తులు బ్రిడ్జి చెక్ డ్యాం పక్క నుంచి తాత్కలిక రోడ్డు వేసినప్పటికీ ప్రయాణం ప్రమాదంగా మారింది. ద్విచక్ర వాహనాలకు ఈ రోడ్డు బాగానే ఉన్నప్పటికీ మధ్య మధ్యలో రాళ్లు రప్పలు ఉండటంతో కార్ల లాంటి వాహనాలకు అడ్డుగా తగులుతున్నాయని వాహనాలు చెడిపోతున్నాయని రాత్రి పూట అక్కడ నుంచి ప్రయాణంచాలంటే భయంభయంగా వెళుతున్నట్లు చెబుతున్నారు. బ్రిడ్జి పనులు నిలిచిపోగా నిజామాబాద్ నుంచి వచ్చే బస్సు సైతం అటు నుంచి వెళ్లటం లేదు. అధికారుల నిర్లక్ష్యంతో పనులు నిలిచిపోవటం వర్షాకాలం ప్రారంభం కావటంతో పై నుంచి వాగు ప్రవహించటంతో అక్కడి ప్రజలకు కష్టాలు ఎక్కువయ్యాయి. వర్షం పడుతున్న సమయంలో పంట పొలాలకు వెళ్లాలంటే ముషీర్‌నగర్ మీదుగా వెళ్లాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చవరొ చూపి సమస్యను పరిష్కరించాలని గడ్కోల్ ప్రజలు కోరుతున్నారు.

## పల్లెలకు దూరం కానున్న ఠాణా




**ప్రజాపక్షం/మాక్లూర్:**మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ మండలానికి దూరంగా తరలనున్నది. 63వ నెంబర్ జాతీయ రహదారి పక్కన దాస్‌నగర్‌లో ఇటీవలే అన్ని హంగులతో కొత్త భవన నిర్మాణం పూర్తయింది. ఈ నెలాఖరులో ఇందులోకి పోలీస్‌స్టేషన్‌ను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దివంగత సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజల సౌలభ్యం కోసం నూతన మండలాలను ఏర్పాటు చేశారు. పరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండేలా మండల కేంద్రంలో మండల పరిషత్, తహసీల్, పోలీస్‌స్టేషన్, విద్యుత్ సబ్‌స్టేషన్లను ఒకేచోట ఏర్పాటు చేశారు. ప్రస్తుత మండల కేంద్రంలోని ఠాణాను దాస్‌నగర్‌కు తరలిస్తున్నారు. దీంతో మండలంలోని చివరి గ్రామాలైన గుంజిలి, చిక్లీ, కొత్తపల్లి, ధర్మోరా, మాందాపూర్, వల్లభపూర్, మెట్‌పల్లి గ్రామాలకు సుమారు 15 నుంచి 20 కిలోమీటర్ల దూరభారం ఏర్పడనుంది. మండలంలోని కల్లడి, ఢీకంపల్లి, రాంచంద్రాపల్లి, గుత్ప, గుత్ప తండా, గ్రామాలు కొత్తగా ఏర్పడిన ఆలూర్ మండలంలోని కలిసాయి. కొత్తగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ దాస్‌నగర్, మానిక్‌భండార్, బోర్గాం(కె), మానిక్‌భండార్ తండాకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. మిగతా గ్రామాలు మాక్లూర ముల్లంగి, బోంకన్‌పల్లి, గొట్టుముక్కుల, మెట్‌పల్లి, వెంకటాపూర్, రాంపూర్, కృష్ణనగర్,దుర్గానగర్, సింగంపల్లి గ్రామాలకు దూరం కానున్నది.ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఉమ్మడి జిల్లాకు మద్యం సరఫరా చేసే ఐఎంఎల్ డిపో సైతం మాక్లూర్ లోనే ఉంది. ఇప్పుడున్న పాత ఠాణాలో అవుట్ పోస్టును ఏర్పాటు చేయాలని చేస్తే కొంతైనా భద్రతగా ఉంటుందని మండల కేంద్రం వాసులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/ ఆదిలాబాద్:**కోర్టు ఉద్యోగులుగా పని చేసి పదవి విరమణ పొందిన గురు ప్రకాష్ ఎస్‌సి, ఎస్‌టి కోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సయ్యద్ మన్నన్, బేలిఫ్ జిల్లా కోర్ట్ ఉద్యోగులను గురువారం కోర్టు కాంప్లెక్స్‌లోని న్యాయవాద గుమస్తాల సంఘం కార్యాలయంలో న్యాయవాదుల గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద గుమాస్తాల సంఘం అధ్యక్షుడు నోముల గణేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిడాల దశరథ్, ఉపాధ్యక్షుడు గన్నోజి కిషన్, పుప్పాల సంతోష్, మెస్రం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఫిర్యాదుల బాక్స్..




**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :**నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం సూచనలు,ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారు.ఆఫిర్యాదుల పెట్టెను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోనగిరి నరేందర్ రావు 10వ తరగతి విద్యార్థుల చేత ప్రారంభించారు.ప్రధానోపాధ్యాయుడు గ్రీవెన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తల్లిందండ్రులు,విద్యార్థులు వ్రాతపూర్వకంగా వ్రాసి నిర్భయంగా పరిష్కార విభాగం నిర్వహణ పా ఠశాలలో సజావుగా,పారదర్శకంగా జరిగేలా ఉపాధ్యాయులు ము ఖ్యపాత్రపోషిస్తారనిఅన్నారు.ఉపాధ్యాయులు,తదితరులుపాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే కమ్యునిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..



**ప్రజాపక్షం/తానూర్:**నేరల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని సీఐ మల్లేష్,పేర్కొన్నారు.మండలంలోని జౌల(బి),గ్రామంలో గురువారం నిర్వహించిన కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా,అనుమతులు లేకుండా నడుపుతున్న ద్విచక్రవాహనాలు(44),ఆటోలు(5) స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ముథోల్ సిఐ మల్లేష్ మాట్లాడుతూ..ప్రజల రక్షణ పోలీసు బాధ్యత అని,ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని,గ్రామాలలో కొత్త వ్యక్తులు వచ్చిన,అనుమానాస్పదంగా కనిపించిన,పోలీసులకు సమాచారం అందించాలని,చట్ట వ్యతిరేకంగా కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.నిషేదిత మత్తు పదార్థాల వినియోగం,మైనర్ల చేత వాహనాలు నడపడం వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సిసిటివి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లోకేశ్వరం ఎస్ఐ అశోక్,ముథోల్ ఎస్ఐ పెర్సిస్,తానూర్ ఎస్ఐలు హన్మండ్లు,జుబేర్,సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## విజేత స్కూల్ విద్యార్థులతో మొక్కలు నాటించిన ఎస్ఐ..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:**మండల కేంద్రంలోని విజేత స్కూల్ నందు ఎస్ఐ విద్యార్థులతో గురువారం రోజున మొక్కలు నాటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవరాశి స్వచ్ఛమైన గాలి పీల్చాలంటే చెట్లు పెంచడం ఎంతో అవసరమన్నారు.వాయు కాలుష్య నివారణకు చెట్లు ఎంతో అవసరమన్నారు.చెట్లు జీవవాయువును అందించి మొక్కలు మానవ మనుగడకు మూలాధారం అవుతున్నాయని,అందుకే విధిగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని ఎస్ రవీందర్ పేర్కొన్నారు.అనంతరం విద్యార్థుల విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,పోలీసు సి బ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## టియుకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు



**ప్రజాపక్షం/నిజామాబాద్** :దశల వారిగా ఎఐఎస్ఎఫ్ నిర్వహించిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం టియుకు ఇంజనీరింగ్ కళాశాల మ ంజూరు చేసిందని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యద ర్శి రఘురాం అన్నారు. ఈ సందర్భంగా ఒక ప్ర కటన విడుదల చేస్తూ విద్యార్థుల చిరకాల కోరిక అయిన ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చే సిన ప్రభుత్వానికి రఘురాం ధన్య వాదాలు తె లిపారు. వీలైనంత త్వరగా ఇంజనీ రింగ్ కళాశాల కు సంబంధించిన నిర్మాణ పనులు పూర్తి చేసి వి ద్యార్థులకు అందుబా టులో తేవాలని కోరారు. దాంతోపాటుటియులోనెలకొన్నసమస్యలపై ప్ర భుత్వందృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

## విధి నిర్వహణలో అనారోగ్యానికి గురైన కార్మికుడు



**ప్రజాపక్షం/శ్రీరాం-పూర్** :శ్రీరాంపూర్ ఎస్ఆర్ పి 3 అండ్ 3ఎ గనిలో విధులు నిర్వహిస్తున్న దే గ తిరుపతి అనే కార్మి కుడు గురువారం ఉద యం అకస్మాత్తుగా మూర్చవెల్లి కిందపడి నట్లు అధికారులు తెలిపారు. పనిలో ఉండగానే తిరుపతి అపస్మా రక స్థితికి చేరుకోవడంతో వెంటనే తోటి కార్మి కులు విషయాన్ని అధికారులకు తెలియజేశారు. అప్రమత్తమైన వారు అతన్ని ముం దుగా ఆర్కె 8 డిస్పెన్సరికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రామ కృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## ఉపాధ్యాయుల డిప్యుటేషన్ రద్దు చేయాలని నిరసన



**ప్రజాపక్షం/కుంటాల:**ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై మరో పాఠశాలకు పంపించడం పట్ల వారి డిప్యూటేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలంలోని కల్లూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ముందు విద్యార్థులు బైఠాయించి నిరసన తెలిపారు.జాతీయ రహదారి పై రాస్తారోకో చేశారు.తమ పాఠశాల టీచర్లను మధ్యలో వేరే చోటుకు డిప్యుటేషన్పై పంపిస్తే తమ చదువులు ఎలా కొనసాగుతాయని ప్రశ్నించారు.డిప్యూటేషన్లను రద్దు చేసి టీచర్లను స్కూలుకు పంపించాలని విద్యార్థులు కోరారు. విషయం తెలుసు కున్న పోలీసులు,ఎంఈఓ ముత్యం,తహసిల్దార్ కమల్ సింగ్ పాఠవాల కు చేరుకుని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు.సమస్యను ఉన్న తాధికారుల దృష్కికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమింపజేశారు.

# ఉద్యోగులకు షోకాజ్, స్థానచలనం చర్యలు

**ప్రజాపక్షం/ఉట్నూర్/ఆసిఫాబాద్** :విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం చూపిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం జరుగిందని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం బోథ్ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పిఒ, అక్కడ సంచలన వివరాలను వెలుగులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చేసిన ఫిర్యాదు మేరకు ఆకస్మిక తనిఖీ చేయగా, పలు అవకతవకలు తన దృష్టికి వచ్చాయని, వంట మనిషి సుకుమాబాయి, కామాటి సావిత్రిబాయిలు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించకపోవడం వల్ల షోకాజ్ నోటీసులు జారీ చేశామని, విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన సిఆర్టి లాల్ సింగ్ను వేరే ప్రాంతానికి పంపించామని పేర్కొన్నారు. తనిఖీలో పలు కీలక అంశాలను పరిశీలించిన పిఒ స్టాక్ రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు పట్టిక, వంట సామాగ్రి, త్రాగునీరు, మెనూ అమలు, మరుగుదొడ్లు తదితరాలను దృష్టిలో పెట్టుకొని తక్షణ చర్యలు చేపట్టారు. మరుగుదొడ్లు సరిగా లేనందున ఎఇ సునీల్కు ఒక రోజు లోపులో మరమ్మతులు చేయాలన్న ఆదేశాలు జారీ చేయగా, ఫ్యాన్లు పని చేయకపోవడంతో వసతిగృహ పర్యవేక్షకుడు నాందేవ్కి సాయంత్రంలోగా మరమ్మతు చేయాలన్నారు. స్టోర్రూమ్, వంటగది రోజూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. త్రాగునీరు పరిశుద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం తరగతులలో విద్యార్థులకు పాఠాలు బోధించి వారి పఠన సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన ప్రజలకు భారమే

### బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**ప్రజాపక్షం/బెల్లంపల్లి** :తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు భారంగా మారిందని, ప్రజలు తర్వలోనే బిఆర్ఎస్ వైపు మొగ్గుతారని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిలిపివేసి, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులకే మద్దతు తెలపనున్నారని, పార్టీ కార్యకర్తలంతా ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రస్తుతం కష్టకాలంలో ఉన్నా, పార్టీకి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో మంచి స్థానం లభిస్తుందని చిన్నయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవు

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్** :సూపర్వైజర్లు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్వైజర్లు నియమాలను పాటించడం లేదు. గర్భవతుల ఇటిడి వివరాలు పైన లేవు. ఉపకేంద్రాల్లో సమయపాలన లేదు. ఆశ కార్యకర్తల సమాచారం సేకరణ లోపిస్తున్నది. ఇది సహించదగినది కాదు. విధుల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. రాపిడ్ ఫీవర్ సర్వేకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి. తెలంగాణ డయాగ్నొస్టిక్స్కు రోజువారీగా రక్త నమూనాలు పంపాలి. ఉదయం 9 గంటలకు గూగుల్ మీట్ ద్వారా ఉపకేంద్రాల సిబ్బందితో సమీక్ష జరగాలి. హైరిస్క్ గర్భవతుల వివరాలు దగ్గర ఉంచాలి. పిహెచ్సీ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి అని వివరించారు. సూపర్వైజర్లపై ప్రత్యేకంగా వ్యాఖ్యానించిన ఆయన పనితీరులో మార్పు అవసరం. సరిగా వ్యవహరించకుంటే చర్యలు తప్పవు. అందరూ తమ బాధ్యతలు తెలుసుకుని నిబద్ధతతో పని చేయాలి అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో డాక్టర్ సతీష్, వైద్యాధికారి ,సూపర్వైజర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నా రు.

# హక్కులపై అవగాహన అవసరం: అదనపు కలెక్టర్




**ప్రజాపక్షం/కాసిపేట:**ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య తెలిపారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కాసిపేట మండలంలోని దేవాపూర్ పంచాయితీలో నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా ఎస్సి కమిషన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు జెల్లపల్లి వెంకయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరులు తమ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రజలందరూ సమానమేనని, హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని పేర్కొన్నారు. చట్టాలపై అవగాహన పెరిగితేనే ప్రజలు న్యాయబద్ధంగా ముందుకెళ్లగలరని వివరించారు. దేవాపూర్ ఎస్ఐ గంగారం మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించబడ్డాయని, అవి ఎంత ముఖ్యమో బాధ్యత కూడా అంతే ముఖ్యమని చెప్పారు. సదస్సులో భాగంగా స్థానిక సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సదస్సుకు ముందు కొత్తగా నియమితులైన అదనపు కలెక్టర్ చంద్రయ్యను ఎంపిడిఒ, ఎంఆర్ఓ, ఎపిఒలు శాలువా, బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇడి ఎస్సి దుర్గాప్రసాద్, బెల్లంపల్లి ఆర్డిఒ హరికృష్ణ, ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్, ఎంపిఒ సఫ్దర్ అలీ, ఎంఆర్ఓ భోజన్న, వ్యవసాయ అధికారి ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు గ్రామస్థాయి జనసురక్ష కార్యక్రమం



**ప్రజాపక్షం/మాక్లూర్:**మండలంలోని చిక్లీ గ్రామంలో కెనరా బాయకు గ్రామస్థాయిలో జన సురక్ష ణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్ జిఎం కళ్యాణ్ ముఖర్జీ, కెనరాబాన్యాకు నిజామాబాద్ ఆర్ఎం వినోద్బాబు గ్రామస్థాయి కార్యక్రమంలో పాల్గొని కళ్యాణ్ మాట్లాడారు. 1906 కెనరా బ్యాంకును అంబేమ్ బాల్ సుబ్బారావు కర్ణాటకలో స్థాపించారని ప్రభుత్వ రంగ సంస్థల్లో మూడవ అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుకు అభివృద్ధి చెందిందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రజలకు అతి చేరువలో అన్ని రకాల సదుపాయాలను కెనరా బ్యాంకు అందిస్తుందని రుణాల విషయంలో వ్యవసాయ రుణాలు ఇంటి నిర్మానం క్రాప్ లోన్ ట్రాక్టర్ లోన్ ఎడ్యుకేషన్ లోన్ డైరీ ఫార్మ్ లోన్, మహిళల కోసం ఎస్హెజి లోన్స వంటి అనేక లోన్లను కెనరా బ్యాంకు అతి సులభంగా అందిస్తుందని వివరించారు. మహిళల కోసం మరిన్ని లోన్లను కెనరా బ్యాంకు ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శివప్రసాద్, మధు, సిబ్బంది, సంజీవ్, సాయిలు, సతీష్, నవీన్, మహేష్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట..



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్** :ఖానాపూర్ మండలం గోసంపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఆ గ్రామ వీడీసీ ఆధ్వర్యంలో గురువారం నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.దీనికి ముందు ఆలయంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశారు.అనంతరం అన్నదానం దాత బొమ్మెల శంకర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించగా నామెడ ధర్మరాజు లడ్డూలను సమర్పించిరు.ఈ సందర్భంగా ధ్వజస్థంభం తయారీకి సహకరించిన గుగ్లావత్ సురేష్,అన్నదాత,లడ్డూ దాతలను ఆలయంలో భక్త బృందం గ్రామస్థలు కలిసి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీడీసీ సభ్యులు గంగారాం,మోతే రాజేశ్వర్,ఇసారపు నవీన్,శ్రీనివాస్,రాజేశ్వర్,సంతోష్,శివ,నర్సింగరావు,సురేష్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా స్థానిక సంస్థల ఎన్నికలు

### రంగంలో మూడు పార్టీలు

**ప్రజాపక్షం/నందిపేట్:**నందిపేట్ మండలాల్లో ఈసారి స్థానిక సంస్తల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోటీపడుతున్నారు. అన్ని పార్టీల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు చేసి గ్రామ గ్రామానికి వెళ్లి పార్టీ చేసిన పనుల గురించి ప్రచారం చేయాలని జిల్లా నాయకులు కార్యకర్తలకు సూచిస్తున్నారు. గతంలో భారత్ రాష్ట్ర సమితి అధికారంలో ఉంది. సంక్షేమ పథకాల గురించి చెప్పుకుంటుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులకు, మహిళలకు, సామాన్యులకు చేసిన సేవల గురించి ప్రచారం చేస్తుంది. ఆర్మూర్నియోజకవర్గ శాసనసభ్యులుగా బిజెపి గెలుపొందింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు చేసిన పనుల గురించి చెప్పుకుంటుంది. అందుకే ఈ పార్టీలు ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో గెలిచేందుకు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. అన్నిపార్టీలు అండర్ గ్రౌండ్ మీటింగ్లు చేస్తున్నాయి. మూడు పార్టీల నాయకులు అభ్యర్థులను వెతికి పెట్టుకున్నాయి. ఏదేమైనా పోటీ గట్టిగా ఉండబోతుంది. చాలా గ్రామాలలో గ్రామస్థులు మురికి కాలువలు, రోడ్లు, వీధి దీపాల గురించి అభ్యర్తులను నిలదీయనున్నారు. ప్రభుత్వం వీరికి ఇచ్చే నిధులు తక్కువ అందుకే పనులు చేయలేకపోతున్నారు. బిసి రిజర్వేషన్ ఇంకా ఒక్కో కొలిక్కి రాకపోవడంతో ఎన్నికలు ఆలస్యమవుతున్నాయి.

## ఎస్ఐకు సన్మానం



**ప్రజాపక్షం/మాక్లూర్:**మాక్లూర్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహించి ఇటీవల ఎస్ఐగా ప్రమోషన్ పొంది నిర్మల్ జిల్లాకు ట్రాన్స్‌ఫర్ అయిన ఎస్ఐనర్సయ్యను మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో గురువారం సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌ఒసి అందజేత

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**ప్రమాదవశాత్తు వాహన ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వేల్పూర్ మండలం లక్కోరా గ్రామానికి చెందిన గంగంపల్లి ప్రశాంత్‌కు మెరుగైన చికిత్స కోరకు 1.50లక్షల ఎల్‌వోసీ కాపీని గురువారం నాడు మాజీమంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హైదరాబాద్‌లో ప్రశాంత్ కుటుంబ సభ్యులకు అందజేశారు. చికిత్స కోరకు ఎల్‌వోసీ మంజూరు చేయింధ్చన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశా రు.

## వారివి వ్యక్తిగత గొడవలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**గత మెండు రోజుల నుండి సోషల్ మిడియాలో చక్కర్లు కొడుతున్న విడియోలతో పార్టీకి ఏమీ సంభందం లేదని ముప్కాల కాంగ్రెస పార్టీ నాయకుడు ఏలేటి రాములు అన్నారు.గురువారం నాడు ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాములు మాట్లాడుతు మాజీ సర్పంచ్ కోమ్ముల శ్రీనివాస్,మరియు నాయకుడు సంతోష్‌లు ఇద్దరు గత రెండు రోజుల నుండి సోషల్ మిడియాలో వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని ఈ విషయంలో కాంగ్రెస పార్టీకి గాని ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ఏలాంటి సంబందం లేదన్నారు.ఏదైన ఉంటే ఇద్దరే వ్యక్తిగతంగా చూసుకోవాలని అన్నారు.

## మృతుని కుటుంబాని ఎస్.కె. చిన్నారెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం/ఆర్మూర్:**మండలంలోని చేపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన రిటైర్డ్ కండక్టర్ గంగాధర్ కుటుంబాన్ని గురువారం ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి పరామర్శించారు. గ్రామంలోని బాధిత ఇంటికివెళ్ళి, మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మృతికి గల కారణాలు వారి కుమారుడు రంజిత్ ద్వారా అడిగి తెలుసుకొని ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఇందూరు సాయన్న, పల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్ సన్, ఆర్మూర్ మండల బిసి సెల్ అధ్యక్షుడు కటకె శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటి అధ్యక్షుడు తదితరులున్నారు.

# యువతిని మోసగించిన వ్యక్తికి 10 ఏళ్లు జైలు, జరిమానా

### ఈస్‌గాం ఘటనపై ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు తీర్పు

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :**యువతని పెళ్లి చేసుకుంటానని మభ్యపెట్టి శారీరకంగా వాడుకున్న కేసులో నిందితుడు మోహనంద్ సర్కార్‌కు 10 సంవత్సరాల కారాగార శిక్ష, రూ.35,000 జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎంవి. రమేష్ గురువారం తీర్పు వెలువరించారు. ఈ మేరకు జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ వివరాలు వెల్లడించారు. ఈస్‌గాం మండలంలోని ట్రాక్టర్ షెడ్ ప్రాంతానికి చెందిన మోహనంద్ సర్కార్ 2019 జూన్ 30న సెలవుపై ఇంటికి వచ్చాడు. జూలై 4న మద్యం సేవించి యువతిని పెళ్లి చేస్తానని మభ్యపెట్టి శారీరకంగా బలవంతంగా వాడుకున్నాడు. అనంతరం యువతి తల్లిదండ్రులకు విషయం తెలియజేయగా, పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగింది. కానీ మోహనంద్ కుటుంబ సభ్యులు పెళ్లికి నిరాకరించడంతో బాధితురాలు 2019 జూలై 30న ఈస్‌గాం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్ఐ రాజేశ్వర్ కేసు నమోదు చేయగా, ఐదు దశలుగా విచారణ జరిపిన ఐఓలు వివి. రమణమూర్తి, రవీందర్, నరేందర్, రాజేంద్రప్రసాద్ తదితరులు నిందితుడిని కోర్టులో హాజరు పరిచారు. పిపి జగన్మోహన్ రావు వాదనలు వినిపించగా, రామ్ సింగ్, బాలాజీ ఎఎస్ఐలు సాక్ష్యాలను సమర్పించారు. విచారణలో నేరం రుజువు కావడంతో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. కేసు దర్యాప్తులో శ్రద్ధ చూపిన కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజం, రూరల్ సిఐ కుమారస్వామి, ఈస్‌గాం ఎస్ఐ కళ్యాణ్, ఇతర సిబ్బందిని ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ అభినందించారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ప్రవేశం కోసం దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం/నస్పూర్ :**2025, 26 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో మొదటి తరగతిలో ప్రవేశం కొరకు షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట నందు జిల్లాకు 2 సీట్లు కేటాయించడం జరిగిందని, అభ్యర్థులు జిల్లా వాసులై జూన్ 1, 2018 నుండి మే 31, 2019 మధ్య జన్మించి ఉండాలని, జనన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా మీ సేవ, మున్సిపల్ కార్పొరేషన్, తహశీల్దార్ ద్వారా జారీ చేయబడి ఉండాలని, కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా విద్యార్థి పేరిట జారీ చేయబడినదై ఉండాలని తెలిపారు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు కుల, ఆదాయ, జనన ధృవీకరణ పత్రాలు, ఆధాధ్ కార్డు, రేషన్ కార్డు ఇతర ధృవపత్రాలతో ఆగస్టు 8వ తేదీ సాయంత్రం 5గంటల లోగా దరఖాస్తు సమర్పించాలని, ఆగస్టు 10వ తేదీన నియామక కమిటీ ద్వారా లాటరీ పద్ధతిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# 'స్థానిక' ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా

### ఎఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జి సుభాష్




**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :**గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ధ్వజం ఎగరవేయాలని ఎఐసిసి కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు లభిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేర్చేందుకు కార్యకర్తలు ముందుకు రావాలని, వార్డు, గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం అయితేనే రాష్ట్ర స్థాయిలో పార్టీ బలపడుతుందని తెలిపారు. ప్రతి మండలంలో, గ్రామ పంచాయతీ స్థాయిలో సమావేశాలు నిర్వహించి నాయకత్వాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని ఎప్పుడూ అండగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఎంఎల్‌సి దండే విట్టల్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో యువత కీలకంగా వ్యవహరించాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు 20 శాతం టికెట్లు ఇవ్వాలని కృషి చేస్తాం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎంఎల్‌ఎ ఆత్రం సక్కు, జడ్‌పి మాజీ ఛైర్మన్ సిడం గణపతి, మాజీ ఎంపిపిలు బాలేశ్ గౌడ్, రామయ్య, నాయకులు ప్రకాష్ రావు, రమేశ్, మసాదే చరణ్, వసంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తాణా కలాన్‌లో ఐదు ఆలయాల్లో చోరీ..



**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం తాణాకలాన్ గ్రామ శివారులోని ఐదు ఆలయాల్లో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన భక్తులలో తీవ్ర ఆందోళనను నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈచోరీలు జరిగినట్లు తెలుస్తుంది. దుండగులు శివాలయం, పెద్దమ్మ తల్లి, మత్తేడమ్మ ఆలయాల్లోకి ప్రవేశించి, హుండీలను పగలగొట్టి అందులోని నగదును అపహరించుకుపోయారు. అంతేగాకుండా కొన్ని ఆలయాల్లో విగ్రహాలపై ఉన్న వెండి, బంగారు ఆభరణాలను కూడా చోరి చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో తాణాకలాన్ గ్రామ ప్రజలు, ముఖ్యంగా ఆలయ కమిటీ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఉదయం ఆలయాలను తెరిచేందుకు వచ్చిన పూజారులు, భక్తులు చోరిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. మహాలక్ష్మి మందిరం, తుల్జా భవాని మందిరంలో కూడ చోరికి యత్నించగా అక్కడ ఎలాంటి బంగారం కానీ, డబ్బులు గాని దొంగతనం జరగలేదు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... ఒకేసారి ఐదు ఆలయాల్లో చోరిలు జరగడం ఆందోళన కలిగిస్తుందని, నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శివాలయం పూజారి జంగం సాంబప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ చోరి వెనుక ఎవరున్నారు. ఎంత మొత్తంలో నగదు, ఆభరణాలు అపహరించబడ్డాయనే విషయాలపై విచారణ జరుగుతోందని ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు.

## నాటిన మొక్కలను పరిరక్షించాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**నాటిన మొక్కలను పరిరక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత అధికారులకు సూచించారు.గురువారం నాడు ఆయన భీమ్‌గల్ మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా మొదటగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అక్కడ రికార్డులను పరిశీలించారు.ఫార్మసిలో మందుల వివరాలను డాక్టర్ అజయ్‌ను అడిగి తెలిలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి శుభరగా ఉండేలా చర్యలు చెపట్టాలని ఆదేశించారు.అనంతరం మండలంలోని లింగాపూర్‌లో గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా నాటిన ఈత,జామ,ఆయిల్‌ఫాం మొక్కలను పరిశీలించారు.మొక్కల ఎదుగుదలను చూసి సంతోషం వ్యక్తం చేశారు.మొక్కలను పరిరక్షింస్తున్న రైతును అభినందించారు.నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అదనపు కలెక్టర వెంట డిపివో శ్రీనివాస్‌రావ్,ఎంపిడివో సంతోష్ కుమార్,డాక్టర్ అజయ్,అబ్కారి ఎస్ఐ గోవర్ధన్,ఎంపివో జావీద్ తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాల కోసం ప్రతి నెలా విరాళం



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :**పేదలకు ఉచిత వైద్య సేవలందించేందుకు ప్రతి నెలా తన పెన్షన్ నుంచి సహాయం చేస్తున్నానని రిటైర్డ్ ఎస్ఐ తుకారం దుర్గే తెలిపారు. గురువారం రామ్ లీలా చారిటబుల్ ట్రస్ట్ కు ఆయన రూ.12,000 నగదు విరాళంగా అందజేశారు. పట్టణంలోని శ్రీ సాయి లైఫ్ లైన్ ఆసుపత్రిలో ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి గురువారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం కొనసాగేందుకు తాను ప్రతి నెలా రూ.12 వేల విరాళం అందజేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు తుకారం దుర్గేకు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా ఉద్ధామ్ సింగ్ వర్ధంతి



**ప్రజాపక్షం /మంచిర్యాల :**జలియన్ వాలా బాగ్ మారణహోమానికి ప్రతీకారంగా బ్రిటిష్ అధికారిని హతమార్చిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉద్ధామ్ సింగ్ 85వ వర్ధంతిని సత్య ప్రచారక్ సమాజ్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన త్యాగాలను ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్ మాట్లాడుతూ 1919 లో అమృతసర్‌లో నిరాయుధులైన ప్రజలపై జనరల్ డయ్యర్ జరిపిన కాల్పుల్లో వెయ్యికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు 19 ఏళ్ల యువకుడైన ఉద్ధామ్ సింగ్ అక్కడే ప్రతిజ్ఞ చేసి, ఇంగ్లండ్‌లో జనరల్ డయ్యర్‌ను 1940లో కాల్చి చంపి దేశ విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు అని తెలిపారు. ఆయన అసలుపేరు షంషేర్ సింగ్ ఉద్ధామ్ సింగ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి సత్యనారాయణ, సభ్యులు పొన్నగంటి యాసేపు, మడుగుల శ్రీనివాస్, మామిడి శెట్టి స్వామి, గరిగే విజయ్, రామగిరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బావిలో గుర్తుతెలియని మృతదేహం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :**బావిలో గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని పాటి హనుమాన్ ఆలయం వద్ద బావిలో మృతదేమం ఉందన్న సమాచారంతో అక్కడికి చెరుకోగా బావిలో ఒక యువకుడి మృతదేహన్ని గుర్తించామని అతడి వయస్సు సుమారు 35 నుడి 40 సం,లు ఉంటుందన్నారు.త్తు సుమారు 5.6 అడుగులని ఎవరికైన మృతుడి వివరాలు తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## వ్యాధుల నివారణ మీ చేతుల్లోనే -డా.అఖిల్

**ప్రజాపక్షం/నెక్కొండ:** సీజనల్ గా వచ్చే వ్యాధులు సోకకుండా ఉండాలంటే ప్రజలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రాకుండా నీవరించే బాధ్యత మీ చేతుల్లోనే ఉందని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట ప్రాథమిక వైద్యశాల డాక్టర్ అఖిల్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద కొరుపోలు లో వైద్య శిబిరం నిర్వహించి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో డెలివరీ కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ సులభమైంది. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. వైద్య శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ రమాదేవి, సిబ్బంది కరుణ, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి నవీన్ ,కారోబార్ వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్త కవిత ,తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులు లేకుండా తొలగించడం అన్యాయం

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేటలో చిరు వ్యాపారులు రోడ్లకు ఇరువైపులా తమ జీవనాధారం కోసం ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నర్సంపేట మున్సిపల్ అధికారులు తొలగించడం అన్యాయమని ,వారికి వెంటనే ప్రత్యామ్నాయం చూపాలని ఎంసిపిఐ [యు] నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా ఏళ్లుగా చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను చేసుకుంటున్నారని , ఇప్పుడు మున్సిపల్ అధికారులు వారి దుకాణ సముదాయాలు తొలగించి, వారి దుకాణ సామాగ్రిని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని , వెంటనే ఎవరి సామాగ్రిని వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు .ఇదంతా అధికార పార్టీ నాయకులకు కనుసన్నల్లోనే జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వారికి తక్షణ ప్రత్యామ్నయం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు .

## పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నర్సంపేట :** పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టియుసిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌డివో కార్యలయం ఎదుట దర్నా నిర్వహించి, వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని, పెన్షన్ 9వేలు ఇవ్వాలని, 12 గంటలుపని వ్యతిరేకించాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అత్యధిక పని గంటలకు కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కమిటీ నాయకుడు బానోతు జవహర్‌లాల్, ఎండి ఖలీల్, రాజేందర్, శ్రీరామోజు భద్రాచారి, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నోస్కూల్ లో - విద్యార్థుల మాక్ ఎలక్షన్స్




**ప్రజాపక్షం/నర్సంపేట :** బాలాజీ టెక్నో స్కూల్లో విద్యార్థులలో ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు మాక్ ఓటింగ్ నిర్వహించారు. ఓటింగ్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ .రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశం ఒకటి. ప్రజాస్వామ్య దేశాలలో రహస్య బాలెట్ ద్వారా తమ ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం ఎంతో శ్రేయస్కరమని స్వచ్ఛమైన పరిపాలన అందుతుందని ప్రజాస్వామ్యం బలంగా ఉంటుందని తద్వారా ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశం సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు. మీరు కూడా భవిష్యత్తులో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా బలమైన నాయకుడిని ఎన్నుకోవాలని అప్పుడే సుస్థిర పాలన అందుతుందని గుర్తు చేశారు. బిట్స్ సెక్రటరీ డాక్టర్ జి .రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుందని అసమర్థ నాయకులను బ్యాలెట్ ద్వారానే పదవిలో నుండి తొలగించే అధికారం ఓటరుకు మాత్రమే ఉంటుందని తెలిపారు. వన మహోత్సవంలో మొక్కలు నాటిన బాలాజీ విద్యాసంస్థల చైర్మన్. తెలంగాణ వన మహోత్సవం 2025 కార్యక్రమం లో భాగంగా బాలాజీ టెక్నో స్కూల్ లో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ .రాజేంద్రప్రసాద్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. చక్కని ప్రదర్శన చేసిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎన్.సి.సి క్యాడేట్లు పాల్గొన్నారు.

## పెద్ద కోరుపోలు రామాలయంలో చోరీ



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొరుపోలు లోని హనుమాన్ సితారామాలయంలో చోరీ జరిగినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. బుధవారం రాత్రి దొంగలు ఆలయ తాళాలు పగలగొట్టి గుడి లోపల ఉన్న వెండి శటగోపం వెండి గిన్నె ఇతర వస్తువులు మొత్తం24 తులాల వెండితో పాటు స్వామివార్ల బంగారు వస్తువులు సైతం దొంగిలించారని ఆలయ పూజారి వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మహేంద్ర తెలిపినారు. దొంగల ఆచూకీ కోసం పోలీసు శునకాలను పిలిపించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. వరస దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులకు సవాలుగా మారిన దొంగతనాలు పట్టపగలు మండలంలోని పనికర గ్రామంలో మహిళను బెదిరించి మెడలోని బంగారాన్ని ఎత్తుకెళ్లిన దుండగులు, నెక్కొండ బస్టాండ్ ప్రాంతంలోని బంగారం షాపుల షట్టర్ లేపి దొంగతనం చేసినారు, దొంగతనాల విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలు, మా పోలీసు సిబ్బందిని గ్రామాల వారీగా పోలీసులను కేటాయించామని పోలీసులు గాలింపు కొసం కృషి చేస్తున్నారని దొంగతనం చేసిన దొంగలను సొమ్మును రికవరీ చేస్తామని ఎస్సై మహేందర్ తెలిపారు.

## ఆవుల కుటుంబాన్ని పరామర్శించిన దొంతి



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మాజీ ఎంపీపీ పిఎసిఎస్ చైర్మన్ ఆవల చంద్రయ్య తల్లి, మండల కాంగ్రెస్ పార్టీ పార్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస నానమ్మ, ఆవుల సోమక్క అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. నర్సంపేట సభ్యుడు దొంతి మాధవరెడ్డి సోమక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. శాసనసభ్యుడి వెంటా టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ, నర్సంపేట, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి , పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట న్యాయస్థాన ఏజిపి బండి శివకుమార్, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు లావుడియ తిరుమల్ చౌహాన్,మాదాటి శ్రీనివాస్, మండల పార్టీ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి, దుదీమెట్ల కొమురయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ రావుల తిరుపతిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, యుత్ కాంగ్రెస్ నేతలు ఇదునూరి దీలీప్,తదీతరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత



**ప్రజాపక్షం/తొర్రూరు :** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత పెంపొందుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని కంఠాయపాలెం రోడ్డులో పాటిమీది ఆలయ పునఃనిర్మాణ దాతలు పత్తి చిలకమ్మ సమ్మయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాలయ ఆలయం పునఃప్రతిష్టాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ తొర్రూరులో ఇలాంటి పవిత్రమైన శివాలయం పునఃప్రతిష్టాపన కార్యక్రమం జరగడం ఆనందదాయకమని, భక్తుల కోరికలు నెరవేరే పవిత్ర క్షేత్రంగా ఈ ఆలయం రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. దేవాలయం పునఃప్రతిష్టాపనకు కృషి చేసినవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు, స్థానిక అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ సురేందర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సురేందర్ గురువారం తన పుట్టినరోజు సందర్భంగా విజయవాడలోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని, ఏలూరు లోని ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని స్థానిక డివిజన్ నాయకుల తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నియోజకవర్గం ప్రజలు, 11వ డివిజన్ ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలనుండి ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా తాను ఈ దేవాలయములను దర్శించుకుంటానని నియోజకవర్గం, డివిజన్ ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో అయన వెంట నాగరాజు, తాళ్లపెల్లి రమేష్, చందు, కుమారస్వామి, సన్నీ కుర్న వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు ఉన్నారు.

## భద్రకాళి దేవస్థానం నూతన ఇఒ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని భద్రకాళి దేవస్థానం నూతన ఈవో గా గురువారం రోజు బాధ్యతలు చేపట్టిన రామల సునీత ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ అద్దంకి విజయకుమార్ కూచన హరినాథ్, ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి, శేషు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెజి వీల్‌తో తీవ్ర నష్టం

**ప్రజాపక్షం/నెక్కొండ:** గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు రైతుల పంట పొలాలు దునడానికి వెళ్లే కేజీ విల్ ట్రాక్టర్ యజమానులు నిర్లక్ష్యంగా సిసి, బిటి, రోడ్లు అని చూడకుండా వాటిపై నిత్యం వెళ్ళడంతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వాలు వేసిన బిటీ, సిసి, రోడ్లు గుంతల పడి నాశనం అవుతున్నాయి. ఇవే కాకుండా గ్రామాలలో తాగునీటి పైపులైన్ లు కూడా కేజీ వీల్ ట్రాక్టర్లు పోవడంతో పగిలి పోతున్నాయి . కొన్ని గ్రామాల్లో అయితే ఇనుప పైపులు సైతం పగిలి పోతున్న దృశ్యాలు నిత్యం గ్రామాల్లో కనిపిస్తున్నాయి. పైపులు పగ లడంతో తాగునీరు వృధాగా కారిపోతూ గ్రామంలోని అంతర్గత రహదారులన్నీ బురద మయంగా తయారై దోమలు దుర్గంధపు వాసనతో ప్రజా ఆరోగ్యానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నది. కేజీ విల్ ట్రాక్టర్లు రోడ్లపై వెళ్లకూడదని రాష్ట్రం అసెంబ్లీలో చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం ఆ చట్టాన్ని అమలు చేసే బాధ్యతను మరిచిన అధికారులు, గ్రామీణ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీసులు, రెవెన్యూ, మండల పరిషత్, ఇన్ని శాఖల అధికారులతో పాటు రోడ్లు భవనాల అధికారులు, సైతం కేజీ విల్ ట్రాక్టర్లు రోడ్లపై కనిపిస్తే వారిపై కేసు నమోదు చేసి పోలీసులకు అప్పజెప్పొచ్చు కానీ బాధ్యతగల అధికారులు పట్టించుకోకపోవడం విచారకరంగా ఉంది.

## ఆగష్టు3 న జిల్లా స్థాయి సీనియర్ యోగా ఎంపికలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాద్ జిల్లా స్థాయి సీనియర్స్, ఏబిసి కేటగిరిలో యోగా పోటీలు ఆగస్టు3 ఆదివారం జమాండ్లపల్లి హైస్కూల్ లో నిర్వహిస్తున్నట్లు యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తూనం పుష్పలీల, గుజ్జునూర్ నరేష్, తెలిపారు. ఈపోటీలు ట్రెడిషనల్ యోగ, బ్యాక్ బెండ్ ఆసనాలు, ఫార్వర్డ్ బెండ్ ఆసనాలు, ట్విస్టింగ్ ఆసనాలు, హ్యాండ్ బ్యాలెన్స్ ఆసనాలు, లెగ్ బ్యాలెన్స్ ఆసనాల మీద సెలక్షన్స్ నిర్వహింస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి కలిగిన యోగా క్రీడాకారులు ఆదివారం ఉదయం 10 గంటలకు హాజరు కావలసిందిగా వారు తెలిపారు.